క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



కోస్గి రూరల్: ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో ఆర్థిక భరోసా నింపేందుకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల పంపిణీ చేపట్టిందని మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ కస్తురమ్మ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ అనుబంధ గ్రామమైన పోతిరెడ్డిపల్లిలో పెద్ద గోళ్ల గణేష్‌కు రూ. 57వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులలో పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మరికల్: మండలంలోని కన్మనూర్ ఉన్నత పాఠశాలలో 2003–04లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తాము చదివిన పాఠశాలలోని మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనంతరం పాఠాలు బోధించిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రకటనపై హర్షం

ఊట్కూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన చేయడం పట్ల బుధవారం దివ్యాంగుల సంఘం నాయకులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులపై సదాభిప్రాయంతో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్‌గౌడ్, అబ్దుల్ అజీద్‌ఖాన్ తదితరులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పాటల పోటీలో మండలవాసి ప్రతిభ

మద్దూరు: మహ్మద్ రఫీ జన్మదినాన్ని పురస్కరించుకుని గోవాలో మంగళవారం రాత్రి పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గోవా, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి చాలామంది గాయని, గాయకులు పాల్గొన్నారు. మండలవాసి మహ్మద్ రఫీ అక్కడే జీవనం కొనసాగిస్తున్నాడు. కౌన్ బనేగా దిల్సే గోల్డెన్ రఫీ స్వర సంఘం కళామందిర్ గోవా వారి పాటల పోటీలలో పాల్గొని ప్రథమస్థానంలో నిలిచి గోవా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు.

మరమ్మతు చేపట్టండి మహాప్రభో



నర్వ: పెద్దకడ్మూర్ నుంచి యాంకి వరకు ఉన్న ప్రధాన బీటీ రహదారి పూర్తిగా అడుగడుగున ధ్వంసమై గోతులు ఏర్పడ్డాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నిత్యం మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి పనులపై వెళ్లే ప్రజలు, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్ల లోతు గోతులు పడి కనీసం బైక్‌లు కూడా ప్రయాణించలేని విధంగా రహదారి తయారైందన్నారు. కనీసం మరమ్మతు అయిన చేపట్టి ప్రయాణ ఇబ్బందులను తీర్చాలని వారు కోరుతున్నారు. పంచాయతీ రాజ్ అధికారులు వాస్తవ పరిస్థితులను గుర్తించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

హిందువులను సంఘటితం చేసేందుకు కృషి

మహబూబ్‌నగర్ రూరల్: హిందువులను సంఘటితం చేసేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) కృషి చేస్తుందని మండ్య ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గాజులపేట గ్రామంలో వార్షికోత్సవంలో భాగంగా ఆర్ఎస్ఎస్ పథసంచలన్ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాషాయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భగవద్గీత చదవాలని కోరారు. మేష్‌కుమార్, రాజేష్, చంద్రశేఖర్, బద్రీనాథ్, కుమార్ పాల్గొన్నారు.



మరికల్‌లో భక్తి గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు



నారాయణపేటలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

క్రీస్తు మార్గం ఆచరణీయం

● ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నారాయణపేటలో విద్యుత్ కాంతులతో చర్చి

సాక్షి నెట్ వర్క్: క్రిస్మస్ పండగ సందర్భంగా బుధవారం పట్టణంలోని ఆయా మండలాలు, ఆయా గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్‌కట్ చేశారు. అనంతరం చర్చిల పాస్టర్లు యేసు క్రీస్తు జీవిత చరిత్ర గురించి తెలిపారు.

● మక్తల్‌లోని క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చర్చిలలో పాల్గొని మాట్లాడారు.. ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, ఆయన చూపించిన శాంతిమార్గంలో అందరూ నడవాలన్నారు. సమానత్వం, శాంతిస్థానకోసం ఏసు తన జీవితాన్ని త్యాగం చేశాడని గుర్తుచేశారు. అనంతరం కేక్‌కట్‌చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు గొల్లపల్లి నారాయణ, జాన్సన్, రవికుమార్, గణేష్‌కుమార్, నారాయణ, రవికుమార్, దత్తాత్రేయ, నర్వ మండల నాయకులు బీసం చెన్నయ్యసాగర్, శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, వివేక్‌వర్ధన్‌రెడ్డి, సంజీవారెడ్డి, రవిసాగర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

● **నారాయణ పేట టౌన్:** పట్టణంలోని యాద్గీర్ రోడ్డు సమీపంలో ఉన్న చర్చిలో వివిధ ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు ఒకచోట చేరి సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్. జాన్ పాస్టర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో చర్చి చైర్మన్ ఎం.దేవీపుత్ర, వైస్ చైర్మన్ కే.రత్నయ్య, సెక్రటరీ వినోద్, మురళి, తిమ్మప్ప, దినేష్ పాల్గొన్నారు.

● **కొత్తపల్లి/మద్దూరు:** ఉమ్మడి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రీస్తు బోధించిన శాంతి సందేశాలను పాస్టర్‌లు చదివి వినిపించారు. సాయంత్రం కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



మక్తల్‌లో చర్చివద్ద కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

● మరికల్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్‌లు నూతన వస్త్రాలు ధరించి ఆయా చర్చిలలో ప్రార్థనలు చేశారు. చర్చీల పాస్టర్లు యేసు క్రీస్తు జీవిత చరిత్ర గురించి తెలిపారు.

● దామరగిద్ద మండలంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్‌ల సమక్షంలో క్రిస్టియన్లు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రాజకీయ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మద్దూరులో..



దామరగిద్ద చర్చి ప్రార్థనలో పాల్గొన్న చిన్నారులు, భక్తులు



నారాయణపేటలో ఆడి పాడుతున్న యువతులు



దామరగిద్దలో నాయకులను సన్మానిస్తున్న చర్చి నిర్వాహకులు

ఆలయ నిర్మాణానికి విరాళం

మక్తల్: మండలంలోని అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణానికి తనవంతుగా బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి.బాలకృష్ణారెడ్డి బుధవారం రూ. లక్షా విరాళాన్ని గురుస్వాములు భగవంత్ రెడ్డి, రఘువీర్‌కు అందజేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మండల నాయకులు చంద్రకాంత్‌గౌడ్, ప్రకాష్‌రెడ్డి, యగ్నేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనం



మాగనూర్: మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం నాయకులు సగరం రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధిద్దామన్నారు. ఆధునిక యుగంలో కూడా ఇప్పటికి తోటి మనిషిని మనిషిగా చూడకపోవడం దారుణమన్నారు. ఇందులో భారతీయులుగా ఒక్కటిగా నిలబడి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం కేంద్రంగా సత్సంగం నిర్వహించాలి



స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రతి కార్యకర్త దేవాలయాన్ని కేంద్రంగా చేసుకొని సత్సంగం నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సత్సంగ సంయోజక పండరీనాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలో వీహెచ్‌పీ మండలస్థాయి కార్యకర్తలకు రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పండరీనాథ్ మాట్లాడుతూ వీహెచ్‌పీ అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వీహెచ్‌పీ జేష్ఠ కార్యకర్త ఆలూరి గంగయ్య, విభాగ్ కార్యదర్శి అద్దని నరేందర్, మఠం రాజయ్య, రాచాల జనార్దన్, నలిగేశి లక్ష్మీనారాయణ, బుట్ట శ్రీనివాస్, శ్రీధర్ బాబు, బాలశివుడు తదితరులు పాల్గొన్నారు.

మరియమ్మ ఆలయంలో దుర్గాహోమం

గండీడ్: మండలంలోని చెన్నాయిపల్లిలోని మరియమ్మ ఆలయంలో బుధవారం పూజారి వెంకటరమణ సమక్షంలో ఆలయ ధర్మకర్త జాన్యానాయక్ దంతుల ఆధ్వర్యంలో దుర్గాహోమం నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు పుణ్యవచనం, అభిషేకం చేశారు. ఏడు గంటలకు గణపతి, నవగ్రహ, దుర్గాహోమం, బలిప్రదానం పూర్ణాహుతి నిర్వహించారు. హోమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో డీసీటీఓ రాంచందర్, ఎంఈఓ అంగూర్‌నాయక్, పాండునాయక్, గోపాల్‌నాయక్ పుల్యానాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

వర్క్‌షాప్ విజయవంతం

కోస్గి: బీజేపీ థియేటర్ అసోసియేషన్, భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో చేపట్టిన ప్రొడక్షన్ ఓరియెంటెడ్ ట్రెడీషనల్ ఫోక్ థియేటర్– బయలాట వర్క్ షాప్ డిసెంబర్ 25 వరకు ఒక నెల విజయవంతంగా ముగిసినట్లు దర్శకులు, ట్రైనర్ కాడం బుగ్గప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మద్దూరు మండలం నాగంపల్లిలో బుధవారం వర్క్‌షాప్ చేపట్టినట్లు తెలిపారు. 2025 మార్చి 25 వరకు వర్క్ షాప్ కొనసాగనున్నట్లు బీజేపీ థియేటర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రచయిత, సింగర్ కాడం శ్రీకాంత్ పేర్కొన్నారు.

గ్రామాల్లో తరుచుగా క్రీడలు నిర్వహించాలి

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల: గ్రామాల్లో తరుచూ క్రీడలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన మద్దూరి సత్యనారాయణరెడ్డి స్మారకార్థం ఆయన కుమారుడు చంద్రమోహన్‌రెడ్డి నిర్వహించిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. 44జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో పెద్దమందడి జట్టుపై గెలుపొంది అడ్డాకుల జట్టు విజేతగా నిలిచింది. ఈ ముంగిపు కార్యక్రమానికి హాజరైన ఆల విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన అడ్డాకుల జట్టుకు రూ.30వేల నగదు, రన్నరప్ పెద్దమందడి జట్టుకు రూ.20వేల నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ పోటీలను నిర్వహించిన నిర్వాహకుడు చంద్రమోహన్‌రెడ్డిని ఆయన సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, నిర్వాహకుడు చంద్రమోహన్‌రెడ్డి, వింఢో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జయన్నగౌడ్, చక్రపాణిరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఖాజాఘోరీ, మహేష్, బాలరాజు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

గొప్ప దార్శనికుడు వాజ్‌పేయి

నర్వ: మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశం గర్వించదగ్గ గొప్ప దార్శనికుడు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశంలో మంచి సుపరిపాలనను అందించిన మాజీ ప్రధాని భారతరత్న వాజ్‌పేయి అందరికి ఆదర్శప్రాయుడన్నారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్‌గౌడ్, నాగప్ప, కుర్వసత్యం, రవికుమార్‌రెడ్డి, కృష్ణయ్య, నరేందర్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

● మరికల్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, నర్సన్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, వేణు, రాజేష్, రమేష్, రమేశ్వర్‌రెడ్డి, చెన్నయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

● మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు.. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కొండయ్య, శంకరోళ్ల రవి కుమార్, బాల్‌రాంరెడ్డి, నర్సింహారెడ్డి, కర్నిస్వామి, కల్లూరి నాగప్ప, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మణ్, చంద్రశేఖర్, మల్లికార్జున్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

● దామరగిద్దలో వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడారు.. భారత ప్రధానిగా దేశాభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ఉషెనప్ప, బస్సప్ప తదితరులు పాల్గొన్నారు.

● మాగనూర్‌లో స్థానిక బస్టాండ్ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనకరాజు, జయనంద్ రెడ్డి, మల్లేష్, అశోక్‌గౌడ్, ప్రభు, సుమంత్, ఆంజనేయులుగౌడ్, వెంకటేష్, నరేందర్ పాల్గొన్నారు.

● ధన్వాడ మండలంలోని వాజ్‌పేయి జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు స్థానిక బస్‌స్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద పార్టీ కార్యకర్తలు శ్రమదానం చేశారు. ఆయా కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లయ్య, మాకంసురేందర్, ఉమేష్, రాంచంద్రయ్య, శ్రీనివాసులు, రాఘవేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రయ్య, ఉమేష్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

● కృష్ణా మండల కేంద్రంతోపాటు హిందుపూర్, కున్సి గ్రామాల్లోని వాజ్‌పేయి జయంతి సందర్భంగా ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్ మాట్లాడారు.. ఆజాత శత్రువు వాజ్‌పేయి ఆలోచన విధానం, అభివృద్ధి, పరిపాలన దక్షత, సుపరిపాలనను పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, నర్సప్ప, ఆంజనేయులు, శక్తిసింగ్, మల్‌రెడ్డి, కిష్టప్ప, గౌరిశంకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



నర్వలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మక్తల్‌లో ..



మరికల్‌లో..



మాగనూర్‌లో..

దళితుల హక్కుల కోసం పోరాడిన కారెం శివాజీ

మహబూబ్‌నగర్ రూరల్: దళితుల హక్కుల కోసం 30సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమించిన పోరాటయోధుడు కారెం శివాజీ అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య అన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కారెం శివాజీ 55వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్ణ, రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, నాయకులు రాఘవేందర్, చలపతి, వెంకటేష్, శ్యామ్‌సుందర్, శ్రీనివాసులు, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు



భోజన ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న శామ్యుల్

భోజనం పాకెట్ల పంపిణీ

స్టేషన్ మహబూబ్‌నగర్: జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు శామ్యుల్ దాసరి బుధవారం పట్టణంలోని పలు చోట్ల నిరుపేదలకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది పండుగ రోజు తమవంతు సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. క్రాంతి కిరణ్, ప్రకాశ్‌రాజ్, బెంజ్‌మెన్‌రాజ్, మెల్కిసెడక్, గ్లోరి, రక్షణ దుర్గం మినిస్ట్రీస్ దాసరి ప్రసాద్, దాసరి సుందర్, డేవిడ్, ఆనంద్‌రాజ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ నివాసంలో ఆవిష్కరించారు. ప్రభుత్వం తరపున మైనార్టీ ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ పథకం ప్రారంభించినందుకు కొత్వాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా, కార్యదర్శి మహ్మద్ యాఖుబ్, షేక్ మహెమూద్, సొహైల్‌ఖాన్, ఉమర్ జబీవుల్లా పాల్గొన్నారు.



క్యాలెండర్ల ఆవిష్కరిస్తున్న ఒబేదుల్లా కొత్వాల్